# రామాయణంతో ముడిపడిన సామెతలు

**- సంపాదకులు.**

చాలా మంది పాఠకులనుండి సమాధానములు వచ్చినా, ఏ ఒక్కరూ ఏడు కంటె ఎక్కువ సామెతలను పంపలేదు. సరే మా వంతుగా సేకరించిన 40 సామెతలను క్రింద ఇస్తున్నాం. వీటిలో" ***భరద్వాజ విందు*** గురించి సామెత కథలలో ప్రచురించడం జరిగింది. మిగతా వాటికి సంబంధించిన కథలను అవకాశమును బట్టి రానున్న సంచికలలో ప్రచురిస్తాము.

1. రామాయణములో పిడకలవేట.
2. ఇంటిగుట్టు లంకకు చేటు.
3. సీత కష్టాలు సీతవి. పీత కష్టాలు పీతవి.
4. కబంధహస్తములు.
5. కుంభకర్ణ నిద్ర.
6. ఊర్మిల నిద్ర.
7. లక్ష్మణుని నవ్వు.
8. కిష్కింద కాండ.
9. శబరి నైవేద్యం.
10. చూసి రమ్మంటే కాల్చుకు వచ్చినట్లు.
11. ఉడుతాభక్తి.
12. బంగారులేడి.
13. హనుమంతుని ముందు కుప్పిగెంతులు.
14. అష్టావక్రుడు.
15. అగస్త్యభ్రాత.
16. ఇక్ష్వాకుని బారసాల.
17. ఉద్యోగరాఘవుడు.
18. కాకిచూపు.
19. హా! ఏక్ష్మణా! (అలో లక్ష్మణా)
20. కాలనేమి జపం.
21. భరద్వాజ విందు.
22. రామబాణం.
23. ఏకపత్నీవ్రతం.
24. రావణాసుర కాష్ఠం.
25. లక్ష్మణమూర్ఛ.
26. శ్రీరామరక్ష.
27. శూర్పణఖ.
28. లంఖిణి.
29. మంథర.
30. త్రిజటాస్వప్నము.
31. జటాయుమరణం.
32. లవకుశులు.
33. సుగ్రీవునిమైత్రి.
34. ధనుర్భంగము.
35. కైకేయి వరం.
36. అహల్యాశాపవిమోచనం.
37. అశోకవనంలో సీత.
38. లంకాదహనం.
39. సుగ్రీవాజ్ఞ.
40. పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం.
    (నిజానికి కాకి మీద బ్రహ్మాస్త్రం)

* *మీకు తెలిసిన సామెతలు/జాతీయములు ఇంకేమైన ఉంటే మాకు తెలియజేయండి.* *